**పొ**ద్దున్న ఏడు గంటల లోపులో వస్తుందా ఫోను. ఆ ఫోను చేసే 'ట్రింగ్... ట్రింగ్...' మన్న శబ్దం రావు గుండెల్లో ఫైరింజన్ మోతలా వినబడుతుంది.

శ్రీరావు పోలీసు డిపార్ట్‌మెంట్‌లో పెద్ద ఆఫీసర్...

# గేదెపిల్ల తప్పిపోయింది

**-ఎస్.ఎస్. గంటి**

నిజానికి చాలా చాలా పెద్దాఫీసర్.

ఆయన పేరు చెబితే 'లా బ్రేకర్స్' గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు తెలియని 'లా' పాయింట్లు ఆయనకు తెలుసు. వి.ఐ.పి. సెక్యూరిటీ ఏర్పాట్లు చెయ్యడంలో దిట్ట. ఆయనకున్న మెరిటోరియస్ సర్వీసు మూలంగా ఆయన కోరుకున్న చోటుకు - రాజ ధానికి బదిలీ అయింది.

రావుగారు ప్రజా సంబంధాల శాఖలో (పోలీస్) కూడా పనిచేసారు. ఈ ప్ర.స.శా ఉండగానే ఆయన ప్రజలకు, పోలీసులకు, సదవగాహన కుదిరేటట్లుగా ప్ర.స.శాలో ప్రశంసలు పొందారు.

రావుగారు ఐ.పి.ఎస్. పోలీసు పనిలోనే ఉంటూ సాహిత్య పఠనం, సంగీత సాధన, లలిత కళోపాసనా చేస్తుంటారు. అడపా దడపా కథలూ, కాకర కాయలూ (ఆయన కథలు చేదుగా మాత్రం ఉండవు) రాస్తూ ఉంటారు.

మనలో మాట చెప్పాలంటే ఆయన రాసినది రాసినట్టుగా ప్రింటయిపోతూ ఉంటుంది. - 'పోలీసోడి కథ' అని కొంతమంది ఎడిటర్లు జంకిన మాట నిజమే - కథలు కమ్మగా ఉంటే వేసుకోవడానికి అవరోధం ఏముంటుంది?

మరి ఆయన ఎందుకు భయపడుతున్నట్టు?

అదీ పొద్దున్న ఏడు గంటలలోపు వచ్చే ఫోను కాల్‌కు? ఆ ఫోను చేసేది చిన్నప్పుడు - చిన్నప్పుడు కాదు - చిన్నప్పుడు. చదువు సెవెంత్ ఫెయిల్.

చేసేది పచ్చగడ్డి, తవుడు, దూగర, చిట్టు అమ్మడం. సైడ్ బిజినెస్, గేదె పాల అమ్మకం - నీళ్లతో సహా.

సాధారణంగా అటువంటి వాడిని 'వాడు' అనే అంటారందరూ.

ఒకప్పుడు చిన్నప్పుడ్ని ''ఒరేయ్'' అన్నవాళ్లు... ఇప్పుడు... 'తమరు' 'చిత్తం చిత్తం' అని ఒదిగి ఒదిగి సమాధానమిస్తున్నారు.

ఉప్పెనలా వచ్చిన ఎన్నికల్లో పాత పార్టీ కొట్టుకుపోయింది. కొత్త పార్టీ పదవిలోకి వచ్చింది. తరచి చూస్తే, మన ప్రజలు చేసే గమ్మత్తు కనపడుతుంది. ఓ ఛాన్స్ ఇస్తారు - నచ్చకపోతే, రెల్లుదుబ్బు పీకి పక్కన పడేసినట్టు పడేస్తా[illegible]

ఆ ఉప్పెనలో కొట్టుకొచ్చిన చిన్నప్పుడు - . అనే చిటారు కొమ్మను అందుకున్నాడు.

''నా పేరు ప్రభంజనం'' అని ప్ర. చెయ్యమంటే, చిన్నప్పుడికి నోరు తిరక్క ''నా పేరు భ(భాజమానం'' అనేవాడు. ఆయనకు డైలాగులు రాసే కవిగారికి విసుగొచ్చి, ''నా పేరే గాలి'' అని మార్చాడు.

ఆ గాలి మహత్యమో, మరేమో చిన్నప్పుడు టక్కున ఎం.ఎల్.ఏ. అయిపోయాడు. చిటారుకొమ్మన మిఠాయిపొట్లం దొరికింది.

''ఇప్పుడు నేనేటి సెయ్యాలి?'' అనడిగాడు తన కవిగారికి - ఎం.ఎల్.ఏ. అవగానే - ఆ కవే తర్వాత చిన్నప్పుడి పి.ఏ...

''మీకు మంచి బలమైన ఒంగోలు గిత్తలు, ఓ నాగలి పెద్ద పొలం ఇస్తే ఏం చేస్తారు?'' అనడిగాడు ఆ కవి.

''దున్నేత్తా'' అన్నాడు చిన్నప్పుడు ఉత్సాహంగా.

''దున్నెయ్యండి'' అని భరవాసా ఇచ్చాడు పి.ఏ. కవి.

''అదెట్టా?''

''మీకు ఫ్రీగా ఫోనిస్తారు ఇంట్లో - అది పుచ్చుకుని హైదరాబాదులో పెద్ద పెద్దాఫీసర్లను ముందు తిట్టడం నేర్చుకోండి. వాళ్లు భయపడతారు. మీరు చెప్పినట్టు వింటారు''.

''వినకపోతే?''

''ఆ ఆఫీసరుకు సంబంధించిన మంత్రికి కంప్లయింట్ ఇస్తానని చెప్పండి - ,బెదిరిపోతారు''.

అప్పటి నుంచి చిన్నప్పుడి ఫోనుకు విరామం లేదు. వన్‌వే ట్రాఫిక్.

అలా.. అలా... చిన్నప్పుడి ఫోను గురి పెద్ద పోలీసాఫీసరు రావుకు తగిలింది. యధావిధిగా ఫోను మోగింది.

''రావ్...'' అన్నాడు పెద్ద పోలీసాఫీసర్ రావుగారు.


''తెలుసులేవో - ఏంటో, నీ ఇంట్లో నువ్వుండక నేనుంటానా? అయితే నా సంగతేం జేసావ్'' చిన్నప్పుడి కర్ణ కఠోరమైన గొంతు నాలుగు వందల మైళ్ల అవతల నుంచి జేగంటలా వినపడింది.

''చూస్తున్నా''

''ఇదో - ఇక్కడి పోలీసోళ్లు చవటలని తేలిపొయె. నా కేసు ఇంతవరకు తేల్లా? ముందు ఈళ్లను పీకేసెయ్. ఆ [illegible] నువ్వు పీకేసుకో. ఎందుకయ్యా, పెద్ద పీకుడు[illegible]. నా పని చెయ్యలేక పోతే, ఇక ప్రజలనేం చూత్తారు. రేపొద్దున్న మేం తలెత్తుకు తిరగాలా? ప్రజాసేవ చేసుకోవాలా వద్దా?''

''ప్రయత్నం చేస్తున్నా'' చిర్రెత్తు కొస్తున్నా, శాంతంగా అన్నాడు రావు.

''సర్లే. నా పెజాసేవకు భైమవుతోంది. నా కేసు తేలేట్టు చూడు. లేపోతే, హోం మినిస్ట్రీ పడిపోతుంది. ఆయన్ని పీకేత్తారు - మళ్లీ హోం మినిస్ట్రీకి ఎన్నికలు?



నీ ఇట్టం'' ఫోను కట్టయింది.

''ఆర్నీ పిండాకూడు. హోం మినిస్ట్రీ పడ్డవేమిటి?'' అనుకుని కర్ఛీఫ్‌తో మొహం తుడుచుకున్నాడు రావుగారు.

చిన్నప్పుడి కంప్లయింట్ 'సిల్లీ'గా ఉన్నా ఆ మాట చెప్పలేక పోయాడు.

ఆయన గేదె పిల్ల మాయమయింది.

మరి ఎం.ఎల్.ఏ. గేదె పిల్ల...

కంప్లయింట్ అందుకున్న వెంటనే, చిన్నప్పుడి ఇలాకాలో పోలీస్ స్టేషన్‌కు ఫోను చేసి చెప్పాడు అక్కడున్న డి.ఎస్.పి.తో.

''ఎం.ఎల్.ఏ. గేదె పిల్ల''.

''ఆపండి రావుగారూ! అంతో ఇంతో భాషా జ్ఞానం ఉన్నవారు కథలు రాస్తారు. ఎం.ఎల్.ఏ. గేదెపిల్ల, గాడిద పిల్ల - ఏమిటండీ''

''పోయిందటండీ''.

''మా ఎస్సయిని చంపుకు తింటున్నట్టు రోజూ, గేదె పిల్లో అని మొర్రో మంటున్నాడు. అది వాడి ప్రాణంట. మరి పోయిందిగా మరి వీడు, ప్రాణంలేని పీనుగా?''

రావుగార్కి ప్ర .సం.శా. గుర్తుకొచ్చి అన్నాడు.

''ఆయన ఎం.ఎల్.ఏ. ప్రజా ప్రతినిధి. వాళ్లుఉల శాసిస్తారు. మనం అమలు పరచాలి''

అవతల నుంచి డి.ఎస్.పీ. అన్నాడు.

''గేదె పిల్లను వెతకలేమని చేతులెత్తేసాం. అప్పుడు హైదరాబాద్‌లో ఉన్న మిమ్మల్ని తగులుకున్నాడు. పెద్ద రచయిత కూడా కదా మీరు. ఏదో ప్లాన్ చేసి చిన్నప్పుడ్ని నొక్కేయండి''

రావులో రచయిత, అడవిలో జంబో గుండెలు కొట్టుకుని, యూరో - యూరో అని అరిచినట్టు, అరిచి, గుండెల్లోంచి బయటికి వచ్చి నిలబడ్డాడు.

''నువ్వు రచయితలకే సిగ్గుచేటు'' అన్నాడు నిరసనగా. అని... ''సరే! ఇలా చెయ్యి. ఆ చిన్నప్పుడి తిక్క కుదురుతుంది''

''అలా చేస్తే, నాకీ పొద్దున్నే ఫోన్ ట్రింగ్, ట్రింగ్ లుండవా?''

''ట్రింగ్ ట్రింగ్‌లే కదూ. కిణికిణి కిణి లు కూడా ఉండవు''

''అలాగే చేస్తాను'' అన్నారు రావుగారు.

మర్నాడు ఫోను కోసం ఎదురు చూస్తూ కూర్చున్నారు.

అనుకున్న టైముకు చిన్నప్పుడి నుంచి ఫోను.

''అయ్యా! శుభవార్త?'' అన్నాడు రావు.

''నా గేదె పిల్ల దొరికిందా?'' ఆత్రంగా అన్నాడు చిన్నప్పడు.

''గేదె పిల్ల దొరకలేదు. కాని అది దొరికే ఉపాయం దొరికింది''.

''బేగ సెప్పు. నా బుజ్జి కన్నాను చూసి చాలా కాలమయింది''.

''వినండి అప్పడు గారూ! మీరు వెంటనే శారీరక లక్షణాలతో, ఐడెంటిఫికేషన్ మార్క్స్‌తో అంటే పుట్టుమచ్చలూ... అలవాట్లూ.. ఈమధ్యనే తీసిన ఫోటో, కలర్‌దయితే చాలా బాగుంటుంది. పంపించండి. ఈ విశేషాలని ఫోటోలని, న్యూస్ పేపర్లలో, టి.వి.లో, సినిమా స్లయిడ్ల రూపంలో బాగా ప్రచారం ఇస్తాం. దీన్ని మా 'క్రిమినల్ ఇంటెలిజెన్స్ గెజిట్'లో కూడా ప్రకటిస్తాం..'' అని చెప్పారు రావు.

అది ఆయనలో రచయిత రాసిచ్చిన డైలాగులు. పెద్దాఫీసర్ కంఠంతో దానికి జీవం పోసి, చిన్నప్పడి గారికి వినిపించారు.

అది అయిపోగానే ఆయన చాలా రిలీఫ్‌గా ఫీలయ్యారు.

ఇక ఈ పీడా ఉండదు, ఈ గేదెలాయనకు తను చెప్పినవన్నీ చేసే ఓపిక ఉందా?

''ఉండదు'' అన్నాడు ఆయనలో రచయిత.

రావుగారికి అనుమానం వచ్చింది, తనకన్నా తనలో రచయితే తెలివైన వాడే?

★ ★ ★

కాని రావుగారిలోని రచయిత దెబ్బ తిన్నాడు. 'తప్పుడు' అంచనా వేసాడు.

ఓ పెద్ద కవరు వచ్చింది - ఫ్రం 'చిన్నప్పడు'

అది విప్పలేదు రావుగారు. అవి చిన్నప్పడు పంపిన డిటెయిల్సు - ఆయనకు తెలుసు. ఈ పీడ ఇంకా వదిలేటట్లు లేదు... ముక్కు చివాట్లు పెట్టేడాయన రచయితని.

''అందుకే, నన్ను చూడగానే, ఆ ఎడిటర్లు ఆముదం తాగిన ముఖం పెడతారు. నీ మూలాన్నే, నా అంతట నేను వెడితే ఎంత మర్యాద! రచయితగా వెడితే మాత్రం ఆదో రకం ఫీలింగ్స్'' తర్వాత తేరుకుని...



## పురుగులు

''గోధుమ పిండిలో పురుగులు మరీ చిన్నవి. జల్లెడలో ఆగడం లేదు, దిగిపోతున్నాయి'' అన్నాడు వంటవాడు హోటల్ యజమానితో.

''అలాగా? అయితే కొన్నాళ్లాగి జల్లించు. పురుగులు పెద్దవవుతాయి'' పరధ్యానంగా చెప్పాడు యజమాని.

-పి.సురేష్‌కుమార్ (హైదరాబాద్)

అది ఆయన పి.ఏ. కిచ్చి - 'గేదె పిల్ల తప్పియింది. ఈ క్రింది ఫోటోలో గేదె పిల్ల తప్పిపోయింది. ఈ వివరాలతో సరిపోయే పై ఫోటోలో గేదెపిల్లను తెచ్చిచ్చిన వారికి మంచి బహుమానం'' అని రాసి, పేపర్లకు, టీవీ వాళ్లకి, మన గెజిట్ వాళ్లకు పంపు''.

పి.ఏ. - ''సార్! కాని'' అంటుంటే రావుగారు కోపంగా

''డూ యాజ్ ఐ సే'' అన్నాడు పిడుగులు కురిపిస్తూ. ఆయనకు చచ్చు సలహా ఇచ్చిన తనలో రచయిత మీద కోపంగా ఉంది.

అప్పుడాయనకు తెలియలేదు రాబోయే ప్రళయం గురించి...

మర్నాడు పేపర్లలో, టి.వి.లో ప్రకటనలు వచ్చాయి.

గేదె పిల్ల తప్పిపోయినది

పేరు - చిన్నప్పడు, వయస్సు - నలభై రంగు - నీలివర్ణం, కిష్టుడి రంగు, ఎత్తు - ఆరు అడుగుల పైసిలుకే, పుట్టుమచ్చలు - కాలి బొటన వేలి మీద కందిగింజంత.

ఆ తర్వాత యమఫోజులో, మేకప్ లేకుండా, కాస్ట్యూమ్స్ లేకుండా నిలబడ్డ ఘటోత్కచుడిలా చిన్నప్పడి ఫోటో.

ఈ వివరాలతో సరిపోయే పై ఫోటోలో గేదెపిల్లను తెచ్చిచ్చిన వారికి బహుమానం...''

ఆ వార్త చదివిన ఆంధ్రదేశం గొల్లుమంది. చూసుకోకుండా రొటీన్‌గా వేసేసిన ప్రకటనలు చూసి కొంతమంది పేపరువాళ్లు 'అరే' అని నాలుక్కొరుక్కున్నా, కొంతమంది సంతోషించారు.

ఇక రేపటి నుంచి కావలసినంత సందడి. చిన్నప్పడి నిర్వాకం గురించి, అది వేయించిన మనిషి గురించి...

అదేరోజు ప్రాంతీయ వార్తల ముందు - ఫోటోతో సహా ప్రకటన.

ఎవరో ఫోను చేసి చెప్పేంత వరకు - వాళ్లూ చూడలేదు - ఏదో రొటీనుగా... టి.వి.లో ఏముంటాయిలే కొత్తవి - అనేమో!

కొన్ని రోజులు దుమారం లేచిపోయింది. రాజకీయాల్లో ఎందుకు, ఏమిటి, ఎలా జరుగుతుందో తెలియదు.

రాష్ట్రంలో, దేశంలో పెద్ద ఎత్తున నిరశన తెలపాలని అన్ని అధికార పార్టీలూ అనుకున్నాయి. ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించాయి. నవ్వాయి. తర్వాత ఎందుకో అందరూ చప్పబడ్డారు.

ఈ గొడవల్లో - రావు పేరు బయటకు రాలేదు.

మరో రెండు నెలల్లో చిన్నప్పడి ప్రభుత్వం కూలిపోయింది.

మళ్లీ మధ్యంతర ఎన్నికలు -

రావుగారు చాలా 'కీన్'గా చూసారు చిన్నప్పడి పేరు కోసం. గెలిచిన వాళ్ల లిస్టులో ఆ పేరు లేదు.

★



## తగ్గిన క్రేజ్

తమిళ చిత్రం 'కాదలన్' (ప్రేమికుడు) ప్రభు దేవాని హీరోగా టాప్ రేంజ్‌లో నిలబెట్టేశాక అతని తర్వాతి చిత్రాలపై అందర్లోనూ ఎన్నో ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగిపోయాయి. ఫలితంగా లవ్‌బర్డ్స్, కుర్రాడు బాబోయ్ చిత్రాలు ఘోర పరాజయం పాలవడంతో ప్రభుదేవా కొత్త చిత్రం 'మిస్టర్ రోమియో'ని ఏ కొనుగోలు దారుడూ కొనడానికి సాహసించటం లేదట. ప్రభుదేవా భార్య త్వరలో ఓ బిడ్డని ప్రసవించబోతోందిట. ఆ బిడ్డయినా అదృష్టం తీసుకొస్తుందేమో?

-జె.ఎం.

